

సుంకేసులకు ఇన్ ఫ్లో

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు 720 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు 817 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. 0.7 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



గో సంరక్షణ నిధికి విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ నిధికి అనంతపురానికి చెందిన భూమిగారి శివరెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు.



టీబీ డ్యాం సమాచారం

పూర్తి మట్టం	:1.633 అడుగులు
ప్రస్తుతం	:1.613.71
టీఎంసీల సామర్థ్యం	:105.788
ప్రస్తుతం	: 45.428
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	: 000
ఔట్‌ఫ్లో (క్యూసెక్కులు)	: 9.398

న్యూస్‌రీల్

లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

- ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



సత్వర న్యాయ మేళా కౌన్సెలింగ్‌లో మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కర్నూలు: లోక్ అదాలత్‌తో కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఈనెల 11న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని కర్నూలు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సత్వర న్యాయ మేళా కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. ఇరుపక్షాల వారికి ఈ సందర్భంగా ఎస్పీ కౌన్సెలింగ్ ఇచ్చారు. నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలన్నారు. రాజీతో కేసులు పరిష్కరించుకుంటే సమయం తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా చూడాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మూడో పట్టణ సీఐ తబ్రేజ్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'టౌన్ మోడల్' విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న టౌన్ మోడల్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కర్నూలు సిటీ: నగరంలోని ప్రభుత్వ జూనియర్(టౌన్ మోడల్)కాలేజీలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎల్.చరణ్‌కార్తీక్ జేఈఈ మెయిన్స్ తొలి విడత పరీక్షల్లో 98.84 పర్సెంటైల్ సాధించారు. బుధవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ సుంకన్న విద్యార్థి ఇంటికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కాలేజీలో చదువుతున్న విద్యార్థి కార్పొరేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు దీటుగా జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ పర్సెంటైల్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

డీఎండబ్ల్యూఓగా సబీహా పర్వీన్



కర్నూలు(అర్బన్): జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణిగా (డీఎండబ్ల్యూఓగా) ఎస్ సబీహా పర్వీన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ మహబూబ్‌బాషా తన మాతృ సంస్థ (డీఎస్పీ స్పెషల్ పోలీస్)కు వెళ్లారు. దీంతో మైనారిటీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహిస్తున్న సబీహా పర్వీన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. రిటైర్డు తహసీల్దార్లు రోషన్ ఆలీ, సీబీ అజయ్‌కుమార్, న్యాయవాది సయ్యద్ ఖుద్రతుల్లా తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

"పనుల్లేక వలసలు పోతున్నారనేది అవాస్తవం. రోజుకు లక్ష మందికి 'ఉపాధి' పనులు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంటే 60వేల మంది మాత్రమే వస్తున్నారు. అలాగే పింఛన్లు తీసేశారనేది కూడా సత్యదూరమైన ప్రచారం. అర్హత ఉన్న ఎవ్వరి పింఛన్ తొలగించలేదు. ఏటేటేడు పింఛన్ల సంఖ్య పెరుగుతూనే ఉంది. పేదలకు ఇళ్లు, వారి పిల్లలకు చదువు, పోషకాహారం అందించి ఆరోగ్యవంతులను చేయడంపై ప్రధానంగా దృష్టి సాధించాం. నా బిడ్డను కూడా అంగన్‌వాడీలో చేర్పించా. క్షేత్రస్థాయి నుంచి సమాజం, పరిస్థితులు తెలుసుకుంటూ పిల్లలు ఎదగాలి. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ, అధికారుల ప్రధాన లక్ష్యం." అని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అన్నారు. 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మరిన్ని విషయాలు పంచుకున్నారు.

– సాక్షి ప్రతినిధి కర్నూలు

పేదల కష్టాలు తీర్చడమే ప్రధాన లక్ష్యం

- పనుల్లేక వలసలు అనేది అవాస్తవం
- ఉపాధిలో రోజూ లక్ష పనిదినాలు
- హాజరు 60వేలు మాత్రమే.
- 'పది'లో వంద శాతంఫలితాల సాధనకు చర్యలు
- సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు
- 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో కలెక్టర్ పి.కోటేశ్వరరావు



సంక్షేమం చేరువచేస్తూ.. సమాజాన్ని చదివిస్తూ!

సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి: పదో తరగతి ఫలితాలు గతేడాది దారుణంగా వచ్చాయి? కారణమేంటి? ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకున్నారా?

కలెక్టర్: గతేడాది ఫలితాలపై నేను చాలా బాధపడ్డాను. పిల్లలు కష్టపడి పాసవ్వాలి. అప్పుడే భవిష్యత్‌లో వారి ఆలోచన దృక్పథం బాగుంటుంది. దొడ్డిదారిలో పాస్ అయితే, వారి ఆలోచనలు కూడా అలాగే ఉంటాయి. అలా అలవాటు చేయొద్దని టీచర్లకు చెప్పా. గతేడాది 22వేల మంది ఫెయిల్ అయ్యారు. ఈ అనుభవంతో ఈ ఏడాది ప్రత్యేకంగా మెటీరియల్స్ ఇచ్చి ప్రత్యేక చొరవ తీసుకున్నాం. ప్రత్యేక అధికారులను నియమించాం. ఒక్కో టీచర్‌కు ఐదుగురు పిల్లల బాధ్యతను అప్పగించాం. 45రోజులు ప్రత్యేకంగా తీసుకున్నాం. వంద శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. దగ్గరగా ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.

సాక్షి: పనుల్లేక వలసలు పోతున్నారని ప్రచారం జరుగుతోంది? నిజంగా పనుల్లేవా? వలసకు కారణమేంటి? నివారణ చర్యలేంటి?

కలెక్టర్: ఆదోని డివిజన్‌లో వలసలు దశాబ్దాలుగా ఉన్నాయి. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా వలసలు వెళ్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి చర్చించా. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెస్(సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషియల్ స్టడీస్)తో సర్వే చేయించా. గత డిసెంబర్ 12న రిపోర్ట్ ఇచ్చింది. ఉపాధి పనులు ప్రతీ గ్రామంలో ఉన్నాయి. జిల్లాలో రోజూ లక్ష పనిదినాలు కల్పించే అవకాశం ఉంది. కానీ 60వేల మందే వస్తున్నారు. పనుల్లేక వలసలు పోతున్నారనేది పచ్చి అబద్ధం. తెలంగాణ, గుంటూరులో నవంబర్, డిసెంబర్, జనవరిలో పత్తికోత కోసం ఆ పని తెలిసిన వారు వెళ్తారు. కిలోకు రూ.14చొప్పున కూలి ఇస్తారు. ఒక్కో వ్యక్తి క్వింటాపైన ఒలిచి రూ.1500–రూ.1800 వరకు సంపాదిస్తారు. పత్తికోత తర్వాత తిరిగి గ్రామాలకు వచ్చి ఉపాధి పనులకు వెళతారు. గతంలో కేరళ, కర్ణాటకకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.



సాక్షి: ఇలా పనులకు వెళ్లడంతో పిల్లల చదువుకు ఇబ్బంది కలుగుతుంది కదా? ఈ కారణాలతోనే ఇది దేశంలో అక్షరాస్యతలో కూడా వెనుకబడి ఉందా?

కలెక్టర్: పనుల కోసం వెళ్లేవారి పిల్లల కోసం సాధారణ హాస్టళ్లు కాకుండా 71 సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేశాం. గతేడాది 'పది' ఫెయిల్ అయినవారు, పనులకు వెళ్లేవారి పిల్లలను గుర్తించాం. వీరందరికీ అన్ని సౌకర్యాలు కల్పించి శిక్షణ ఇస్తున్నాం. ఏ కారణంతో ఎవ్వరూ బడికి వెళ్లని పరిస్థితి రాకూడదు. 'పది' ఫెయిల్ అయిన వారు కూడా మళ్లీ పరీక్ష రాసి ఉత్తీర్ణులై పై చదువులకు పంపే ఏర్పాటు తీసుకున్నాం. చదువులతోనే జీవితాలు బాగుపడతాయని మేమంతా నమ్ముతున్నాం.

సాక్షి: ఆదోని డివిజన్‌లో పోషకాహార లోపం కూడా ఎక్కువగా ఉంది? ముఖ్యంగా అమ్మాయిల్లో ఐరన్ లోపం తీవ్రంగా ఉందని తెలుస్తోంది?

కలెక్టర్: పోషకాహార లోపాన్ని నివారించడంలో మనం ప్రథమస్థానంలో ఉన్నాం. ఆదోని డివిజన్ వెనుకబాటుకు గురైంది. పేదరికం కూడా ఉంది. దీంతో సరైన పోషకాహారం పిల్లలకు అందలేదు. అందుకే ప్రతీ స్కూలు, కాలేజీలో 10–19 ఏళ్ల బాలికల వివరాలు సేకరిస్తున్నాం. వారంలోపు వివరాలు వస్తాయి. రక్తపరీక్షలు చేసి వారికి ఐరన్ లోపం ఉంటే మందులు ఇస్తాం. హాస్టళ్లలో ఉంటే మెడిసిన్ అందిస్తాం. స్కూళ్లకు వచ్చేవారికి ఇంటికే పంపిస్తాం. ఇంటివద్దే ఉన్న పిల్లలకు ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా అందిస్తాం. హాస్టళ్లు, విద్యాసంస్థల్లో పోషకాహారం అందిస్తున్నాం. పరీక్షలు రాసి పిల్లలు ఇళ్లకు వెళ్లేలోపు ఏ ఒక్కరిలో ఐరన్ లోపం లేకుండా చూస్తాం.

సాక్షి: పింఛన్లు తీసేస్తున్నారని ప్రచారం జరుగుతోంది? వాస్తవం ఏంటి?

కలెక్టర్: పింఛన్లు తీసేశారనే ప్రచారం సరికాదు. మొన్న ఒక గ్రామానికి వెళ్లాను. ఒక ఆవిడ వచ్చి పింఛన్ కావాలంది. అన్ని వివరాలు అడుగుతూ భూమి ఎంత ఉంది? అని ప్రశ్నిస్తే 17 ఎకరాలు అని చెప్పింది. ఇలాంటి వారికి పింఛన్లు ఎలా ఇస్తాం. పింఛన్ల పంపిణీ లక్ష్యం ఏంటి? అర్హత ఉన్న ఏ ఒక్కరికీ పింఛన్ తీయలేదు. కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు మరిన్ని ఇస్తున్నాం. ఏటేటేడు పింఛన్ల సంఖ్య పెరుగుతోంది.

సాక్షి: ఇళ్ల నిర్మాణం ఎంత వరకు వచ్చింది? ఉగాదికి పూర్తి చేసే అవకాశం ఉందా?

కలెక్టర్: 16వేల ఇళ్లు నిర్మిస్తున్నాం. 7వేలు పూర్తయ్యాయి. తక్కినవి పలు దశల్లో ఉన్నాయి. సొంత స్థలం ఉన్నా, గుడిసెలు, శిథిలావస్థలోని ఇళ్లు ఉంటే వాటి స్థానంలో కొత్తవి నిర్మించుకోవచ్చు.



సాక్షి: సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత పాలన సులభతరమైందా? ప్రజలకు సేవలు అందించడంలో సంతృప్తి ఉందా?

కలెక్టర్: గతంలో సమస్యల కోసం మండల కేంద్రానికి వెళ్లేవారు. ప్రజలు వెళ్లినప్పుడు అధికారులు ఉండొచ్చు? క్యాంపులకు వెళ్లొచ్చు. దీంతో ఒకటికి రెండుసార్లు పనులు వదులుకుని, డబ్బులు ఖర్చు చేసుకుని వచ్చేవారు. సచివాలయాలు వచ్చాక పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సమస్యలు అక్కడే పరిష్కారమవుతున్నాయి. ఇవి ప్రజలకు సౌలభ్యంగా ఉన్నాయి. వీటి పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నాం.

సాక్షి: సమస్యల పరిష్కారం కోసం స్పందనకు వస్తున్నారు? ఫలితం ఉందా?

కలెక్టర్: కచ్చితంగా. కావాలంటే మీరు ప్రజలను విచారించవచ్చు. అభ్యంతరం లేదు. సోమవారం మండల, డివిజన్, జిల్లా స్థాయిలో జరిగే స్పందన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కనెక్ట్ చేస్తాం. సమస్యకు అక్కడికక్కడే పరిష్కారం సూచిస్తున్నాం. ఎక్కువగా భూసమస్యలు వస్తున్నాయి. గతేడాది 4,727 భూసమస్యలు వచ్చాయి. ఇందులో 70శాతం కుటుంబ తగాదాలే. ఇవేమీ చేయలేం. కోర్టు పరిధిలోని అంశాలు. మా పరిధిలోని సమస్యలు తప్పక పరిష్కరిస్తున్నాం.

సాక్షి: మీ కుమారుడిని అంగన్‌వాడీలో చదివిస్తున్నారు? కారణమేంటి?

కలెక్టర్: క్షేత్రస్థాయిలో అన్ని పరిస్థితులు తెలుసుకుంటూ పిల్లలు ఎదగాలి. చదువు పేరుతో రుద్ది, వాళ్లను ఉద్యోగంలో వేసి బందీలను చేయకూడదు. ఒకే జీవితం స్వేచ్ఛగా చదవాలి. సామాజిక పరిస్థితులు అర్థం చేసుకోవాలి. అంగన్‌వాడీ నుంచి ఆక్స్‌ఫర్డ్ దాకా వెళ్లాలనేది నా కోరిక. ఫస్ట్ టీసీలో అంగన్‌వాడీ ఉండాలి. పిల్లలకు చదువుతో పాటు సమాజాన్ని చదివించడం నేర్పాలి. అందుకే ఈ నిర్ణయం.

గుండ్రేవులను జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలి

- పార్లమెంట్‌లో ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్



కర్నూలు(రాజ్‌విహార్): గుండ్రేవుల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టి కరువు ప్రాంతమైన కర్నూలులో వలసలు నివారించాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ కోరారు. బుధవారం ఆయన పార్లమెంట్‌లో మాట్లాడారు. కేసీ కెనాల్‌కు 31.90 టీఎంసీలు, తుంగభద్ర దిగువ కాలువకు 69 టీఎంసీల నీళ్లు కేటాయించడంతో పాటు క్యారీ ఓవర్ రిజర్వాయర్ నిర్మించాలని బచావత్ ట్రిబ్యునల్ సూచించిందని పేర్కొన్నారు. అటువంటి క్యారీ ఓవర్ రిజర్వాయర్‌ను సి. బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామం వద్ద నిర్మించవచ్చని 20 ఏళ్లగా మేధావులు ప్రతిపాదిస్తున్నారన్నారు. 1976 నాటి బచావత్ అవార్డును గౌరవించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. రూ.5,300 కోట్లతో కర్ణాటకలో ఎగువ భద్ర జాతీయ ప్రాజెక్టును చేపట్టాలని కేంద్రం ఇటీవలే ప్రకటించిందని, ఈ ప్రాజెక్టు నిర్మిస్తే కర్నూలు జిల్లాతోపాటు రాయలసీమ ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టుతో సమానంగా గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించాలని, రాయలసీమకు 144.70 టీఎంసీల నీటిని కేటాయించాలని కోరారు.

మారనున్న రోడ్ల రూపు రేఖలు

కర్నూలు(అర్బన్): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దశాబ్దాలుగా కంకర తేలి, గుంతలు పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన రోడ్లను బాగు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఐదు రోడ్లను ఎంపిక చేసి ప్రతిపాదనలను రూపొందించి పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) కోరింది. ఈ నేపథ్యంలోనే పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ ఇంజినీర్లు సంయుక్తంగా తమ పరిధిలో పూర్తి అధ్వాన్నంగా ఉన్న 35 రోడ్లను ఎంపిక చేసి వాటి రూపురేఖలను మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. ఆయా శాఖల ఇంజినీర్లు రూపొందించిన ప్రతిపాదనలకు అంచనాలు తయారు చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ ద్వారా సీఎంఓకు పంపేందుకు పీఆర్ ఇంజినీర్లు (నోడల్ ఏజెన్సీ) చర్యలు చేపట్టారు. ఈ ప్రతిపాదనలకు సీఎంఓ నుంచి ఆమోదం లభించిన వెంటనే ఆయా నియోజకవర్గాల్లో పూర్తి ఇబ్బందికరంగా మారిన రోడ్లు బాగు పడనున్నాయి.

రేపు కేడీసీసీబీ బోర్డు సమావేశం

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు జిల్లా సహకార కేంద్రబ్యాంకు (కేడీసీసీబీ) బోర్డు సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ మహాలక్ష్మి అధ్యక్షతన జరగనుంది. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి, నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

త్వరలో టూరిస్టు పోలీస్‌స్టేషన్ ప్రారంభం

మంత్రాలయం రూరల్: శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టూరిస్టు పోలీస్‌స్టేషన్‌ను త్వరలో ప్రారంభిస్తామని ఆదోని డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌లో ఈ స్టేషన్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు వేణుగోపాల్‌రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోసిగి టాప్.. కల్లూరు డౌన్



కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం


- రిజిస్ట్రేషన్స్, స్టాంప్ శాఖలో ఒడిదొడుకులు
- లక్ష్యాన్ని చేరుకోవడంలో తడబాటు
- జనవరి వరకు 1,11,241 డాక్యుమెంటేషన్లు
- సమకూరిన రూ.255.06 కోట్లు

కర్నూలు(సెంట్రల్): రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ లక్ష్యాన్ని చేరుకోవడంలో తడబడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం(2022–23)లో పది నెలల కాలానికి రూ. 325.15 కోట్ల లక్ష్యానికి గాను రూ.255.06 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో మొత్తం 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఈ ఏడాది రూ. 406.46 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో 2023 జనవరి నాటికి రూ.325.17 కోట్ల ఆదాయం సమకూరాల్సి ఉంది. అయితే రియల్ ఎస్టేట్ మందగించడంతో స్థిర, చరాస్తుల విక్రయాలు అనుకున్న విధంగా జరగలేదు. కొత్త వెంచర్లు కూడా పెద్దగా రాలేదు. ఈ నేపథ్యంలో జనవరి వరకు 78.44 శాతం ఆదాయంతో రూ.255.06 కోట్లు వసూలు అయ్యాయి. కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 101.20 శాతం ఆదాయంతో దూసుకెళ్తోంది. కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లక్ష్య సాధనలో చివరి స్థానంలో నిలిచింది. ఇక్కడ మూడు నెలల నుంచి రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.

ఫిబ్రవరి, మార్చి నెలలే కీలకం

జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. 2021 జూలై తరువాత కొత్తగా వేసిన వెంచర్లకు ఎల్‌పీ, కుడా(కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అనుమతులను ప్రభుత్వం కచ్చితం చేసింది. ఇదే సమయంలో కొత్త లేఅవుట్లలో పేదలకోసం 5 శాతం ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్ణయించింది. దీంతో వివాదం చెలరేగి కొందరు కోర్టుకు వెళ్లడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం అనుకున్నంతా సాగలేదు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న రెండు నిర్ణయాలను వెనక్కి తీసుకోవడంతో ఫిబ్రవరి, మార్చి నెలల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందని భావిస్తున్నారు. తద్వారా 2022–23లో నిర్దేశించిన రూ. 406.46 కోట్ల ఆదాయం సమకూరడం పెద్ద కష్టమేమికాదని భావిస్తున్నారు. కాగా, 2021–22 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ శాఖ ఇచ్చిన లక్ష్యంలో 89.46 శాతం సాధించింది.

లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్నాం



2022–23 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యసాధన కోసం కృషి చేస్తున్నాం. పది నెలల గరిష్టానికి 78.44 శాతం ఆదాయం సమకూరింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నూటికి నూరు శాతం ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటున్నాం. శాఖ పరంగా ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 406.46 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించారు. దానిని అందుకుంటాం.

– సీహెచ్ నాగమల్లేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్, కర్నూలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	నిర్దేశించిన లక్ష్యం రూ. కోట్లలో	వచ్చిన ఆదాయం రూ. కోట్లలో	శాతం
ఆదోని	35.51	31.72	82.37
ఆలూరు	8.58	7.82	91.21
ఆస్పరి	3.22	2.85	88.49
గూడూరు	11.61	9.95	85.69
కోడుమూరు	15.80	12.73	80.6
కోసిగి	6.22	6.30	101.2
పత్తికొండ	13.74	9.56	69.60
ఓర్వకల్లు	18.98	12.74	79.73
ఎమ్మిగనూరు	20.90	17.44	83.45
కర్నూలు	85.35	74.90	87.76
కల్లూరు	105.21	69.00	65.58

కర్నూలులో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

- కర్నూలు జగన్నాథగట్టుపై హైకోర్టు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఆర్థికమంత్రి బుగ్గన ప్రకటన
- హైకోర్టు నిర్మిస్తే అనుబంధంగా 43కు పైగా ట్రిబ్యునల్స్
- మానవహక్కుల కమిషన్, లోకాయుక్త, సీబీఐ కోర్టు ఇప్పటికే ఏర్పాటు
- 'న్యాయ రాజధాని' కల సాకారమైతే మరింత వేగంగా కర్నూలు అభివృద్ధి
- సీమవాసులకు విద్య, ఉపాధి అవకాశాలు మరింత చేరువ

'న్యాయం' దిశగా!

'సీమ'వాసుల చిరకాల స్వప్నం సాకారం కానుంది. హైకోర్టు ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం' ఏర్పాటు చేసి కర్నూలుకు 'న్యాయం' చేసేందుకు మరో అడుగు ముందుకేసింది. బుధవారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రివర్గం ఈ మేరకు ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయంతో 'న్యాయ రాజధాని'పై ప్రభుత్వ వైఖరి మరోసారి సుస్పష్టమైంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందనేందుకు ఇదే నిదర్శనం.



సాక్షి ప్రతినిధి కర్నూలు: తమిళనాడును నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయిన తర్వాత 1953 నుంచి 1956 దాకా కర్నూలు రాజధానిగా ఏపీ పాలన సాగింది. ఆ తర్వాత విశాలాంధ్రగా రాష్ట్రం ఏర్పాటయ్యాక హైదరాబాద్ రాజధానిగా ఏర్పాటైంది. అప్పట్లో కర్నూలు వాసులు రాజధానిని త్యాగం చేశారు. దీంతో కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని అప్పట్లో పెద్దమనుషుల ఒప్పందం జరిగింది. ఏడు దశాబ్దాలు గడిచినా ఇప్పటి వరకు సీమకు 'న్యాయం' జరగని పరిస్థితి. కర్నూలు రాజధానిగా కొనసాగి ఉంటే, ఈ ఏడు దశాబ్దాలలో హైదరాబాద్‌కు మించి అభివృద్ధి జరిగేది. దీంతో పాటు అనంతపురం, కడప జిల్లాలు కూడా అభివృద్ధి జరిగి 'సీమ ముఖచిత్రం' మరోలా ఉండేది. రాజధాని కోల్పోవడంతో కర్నూలుతో పాటు సీమకు తీరని అన్యాయం జరిగింది. అభివృద్ధిలో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబాటుకు గురైంది.

'న్యాయ రాజధాని' ప్రకటనతో చిగురించిన ఆశలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 2020 జనవరిలో కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి 'న్యాయ రాజధాని' చేస్తామని ప్రకటించారు. అప్పటి నుంచి ప్రతిపక్షాలు దీనికి ఏదోరకంగా అడ్డుతగులుతూనే ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేసింది. లోకాయుక్త, మానవహక్కుల కమిషన్‌ను కర్నూలులో కేంద్రంగా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే రాజధాని విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగానే 'సుప్రీం కోర్టు' తీర్పు వెలువరించింది. అలాగే సీబీఐ కోర్టు కూడా వైజాగ్ నుంచి కర్నూలుకు బదిలీ అయింది. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా కర్నూలుకు 'న్యాయం' చేసి తీరుతామని ఈ చర్యలతో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల కర్నూలులో జరిగిన 'రాయలసీమ గర్జన' సభలో ఆర్థికమంత్రి బుగ్గన మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి తీరుతామని, జగన్నాథగట్టుపైనే నిర్మించబోతున్నామని తేల్చి చెప్పారు. దీంతో హైకోర్టు ఆశలు సజీవంగా ఉన్నాయని కర్నూలు వాసులు హర్షధ్వానాలు చేశారు.

న్యాయ విశ్వవిద్యాలయంతో ధీమా

జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై కూడా సర్వత్రాహర్షం వ్యక్తమవుతోంది. కర్నూలుతో పాటు సీమవాసులకు విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తాయనే నమ్మకం కలుగుతోంది. అలాగే హైకోర్టు ఏర్పాటు చేస్తే న్యాయవ్యవస్థ పరిధిలోని అనుబంధ సంస్థలన్నీ కర్నూలు కేంద్రంగానే నిర్వహించాల్సి ఉంటుంది. ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, క్యాట్(సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్), రైల్వే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, ఏసీబీ కోర్టు, కో ఆపరేటివ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేటరీ కమిషన్, ఎండోమెంట్ ట్రిబ్యునల్‌తో పాటు 43కు పైగా ట్రిబ్యునల్స్ ఏర్పాటవుతాయి. వీటి రాకతో కర్నూలు అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుంది.

వ్యక్తి దారుణ హత్య



మృతి చెందిన లద్దగిరి శ్రీను

ప్యాపిలి: మండల పరిధిలోని బావిపల్లి క్రాస్ రోడ్డు వద్ద డోన్ మండలం కొచ్చెర్వు గ్రామానికి చెందిన మైనింగ్ యజమాని లద్దగిరి శ్రీను (56) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మైనింగ్ పనుల నిమిత్తం బుధవారం కొచ్చెర్వు నుంచి హుసేనాపురం గ్రామానికి స్కూటీపై శ్రీను బయలుదేరాడు. మార్గమధ్యలో బావిపల్లి క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అటకాయించి రోకలిబండతో దాడి చేయడంతో పాటు పిడిబాకుతో పొడిచి దారుణంగా హత్య చేశారు. తీవ్రంగా గాయపడిన శ్రీను తన ద్విచక్రవాహనాన్ని ఆనుకుని అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. పట్టపగలే బావిపల్లి క్రాస్ రోడ్డు వద్ద హత్య జరగడంతో స్థానికంగా సంచలనం రేకెత్తించింది. విషయం తెలుసుకున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకర్ రెడ్డి, ప్యాపిలి సీఐ శ్రీరాములు, జలదుర్గం ఎస్ఐ నరేశ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రంగంలోకి దిగిన డాగ్‌స్క్వాడ్ సిబ్బంది నిందితుల ఆధారాల కోసం గాలించారు. సంఘటనా స్థలంలో లభించిన రోకలిబండలు, పిడిబాకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మైనింగ్ విషయంలో గొడవల కారణంగానే తన తండ్రిని గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారని హతుడి కుమారుడు మధు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సచివాలయ, వలంటీర్ వ్యవస్థ భేష్

- వాటి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందుతున్నాయి
- కేంద్ర ప్రభుత్వ పరిశీలన కమిటీ సభ్యులు ప్రదీప్‌కుమార్ పిశ్రై, సంతోష్‌కుమార్ ప్రధాన్



సమీక్షకు హాజరైన అధికారులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు, చిత్రంలో ఎన్ఎల్ఎం కమిటీ సభ్యులు ప్రదీప్‌కుమార్, సంతోష్ కుమార్

సాక్షి ప్రతినిధి కర్నూలు: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందుతున్నాయని నేషన్ లెవల్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రదీప్‌కుమార్ పిశ్రై, సంతోష్‌కుమార్ ప్రధాన్ కొనియాడారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు సంతృప్తికరంగా ఉందని కితాబిచ్చారు. కర్నూలు జిల్లాలోని కృష్ణగిరి, నందవరం మండలాల్లో 6, నంద్యాల జిల్లా కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ మండలాల్లో 4 పంచాయతీలను బుధవారం కమిటీ సభ్యులు సందర్శించారు. గ్రామాల్లో అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులను పరిశీలించారు. అప్తై కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాలులో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కలెక్టర్ కోటేశ్వరరావు, పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్) పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలు పథకాలను చక్కగా వినియోగించుకుని స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని కమిటీ సభ్యులు అన్నారు. కర్నూలు, ఎమ్మిగనూరులో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ–గ్రామీణ కౌసల్య యోజన శిక్షణ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించామని, నిరుద్యోగులకు మంచి శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన అమలు బాగుందని కితాబిచ్చారు.

జగనన్న కాలనీలు అద్భుతం

వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతినెలా ఒకటో తేదీ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందించడం స్ఫూర్తివంతంగా ఉందని నేషన్ లెవల్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించడం బాగుందన్నారు. జగనన్న కాలనీలలో నిర్మిస్తోన్న గృహాల పనులు బాగా జరుగుతున్నాయని, ఒక కాలనీలాగా అద్భుతంగా ఉందని కొనియాడారు. వైఎస్సార్, జగనన్న శాశ్వత భూహక్కు పనులు బాగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ పనులపై గ్రామీణ సర్వేయర్లను ఆరాతీస్తే చక్కగా వివరించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాల అమలు తీరుపై అవగాహన కూడా బాగుందని, అందరూ సమావేశాల్లో పాల్గొని పథకాలు, లబ్ధి, వాటి ద్వారా బలోపేతమవుతున్న తీరును చక్కగా వివరించారన్నారు. ఉపాధిహామీ పథకం అమలు బాగుందని తెలిపారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ పనిదినాలు మరింత పెంచాలని ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నారని కమిటీ సభ్యులకు వివరించారు. సంక్షేమ పథకాలను మరింత బాధ్యతతో అమలు చేస్తూ, అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుని సమర్థంగా అమలు చేస్తామన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డ్వామా పీడీ అమర్‌నాథరెడ్డి, డీపీఓ నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ ఆర్ఎఫ్ఓగా భూపాల్‌రెడ్డి



కర్నూలు(రాజ్‌విహార్): అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైర్ ఆఫీసర్‌గా ఎం. భూపాల్‌రెడ్డి నియమితులయ్యారు. గతంలో జోన్–3, జోన్–4కు ఒకే ఆర్ఎంఓ ఉండేవారు. ప్రభుత్వం కర్నూలు కేంద్రంగా జోన్–4ను ఏర్పాటు చేసి, విజయవాడ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్ఎంఓగా పనిచేస్తున్న భూపాల్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేసింది. 1993లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా చేరిన ఈయన బద్వేలు, కువ్వం, నంద్యాల, ప్రొద్దుటూరులో పనిచేశారు. ఏడీఎఫ్ఓగా 2010 అక్టోబరులో పదోన్నతి పొంది అనంతపురంలో, జిల్లా ఫైర్ ఆఫీసర్ (డీఎఫ్ఓ)గా 2013 జూన్‌లో పదోన్నతి పొంది తిరుపతిలో పనిచేశారు. కర్నూలులో 2013 సెప్టెంబరు నుంచి 2018 వరకు, వైఎస్ఆర్ జిల్లాలో 2020 వరకు డీఎఫ్ఓగా పనిచేశారు. సెప్టెంబర్‌లో ఆర్ఎఫ్ఓగా పదోన్నతి పొంది ప్రధాన కార్యాలయం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన సర్వీసులో సేవా, ఉత్తమ సేవా పతకాలతో పాటు ఫైర్ సర్వీస్ మెరిటోరియస్ రాష్ట్రపతి మెడల్ పొందారు. త్వరలోనే బాధ్యతలు చేపడుతానని ఆయన 'సాక్షి'కి తెలిపారు.

స్కానింగ్ చేయకుండా వెనక్కి పంపొద్దు

- వైద్యులకు అధికారుల ఆదేశం



మాట్లాడుతున్న డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): సుదూర ప్రాంతాల నుంచి పెద్దాసుపత్రినే నమ్ముకుని వచ్చిన నిరుపేదలకు స్కానింగ్ చేయకుండా వెనక్కి పంపించవద్దని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. రేడియాలజీ విభాగం వద్ద ఏర్పాటు చేసిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రంలో తమకు స్కానింగ్ చేయడం లేదని, రేపు రమ్మంటున్నారని పలువురు రోగులు, వారి కుటుంబసభ్యులు బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిశారు. తాము కోడుమూరు, ఆలూరు, అన్నరి, ఆదోని, మంత్రాలయం నుంచి వచ్చామని, స్కానింగ్ కోసం మళ్లీ రేపు రావాలంటే ఎలాగని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి తాము ఆసుపత్రికి వచ్చామని, ఇప్పుడు టోకెన్లు అయిపోయాయని, రేపు రావాలని వైద్యసిబ్బంది చెబుతున్నారని, దీనివల్ల మళ్లీ తాము చార్జీలు పెట్టుకుని తిరగలేమని చెప్పారు. ఈ విషయమై ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పరిమిత టోకెన్లు ఇవ్వడం మానుకోవాలని, ఎంత మంది వచ్చినా స్కానింగ్ చేయాల్సిందేనని చెప్పారు. మధ్యాహ్నం తర్వాత అకడమిక్ క్లాసులు ఉంటాయని, సాయంత్రం వరకు స్కానింగ్‌లు చేస్తే దానికి ఇబ్బంది అవుతుందని రేడియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రాధారాణి చెప్పారు. దానికి ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసుకోవాలని, వచ్చిన రోగులందరికీ స్కానింగ్ చేయాల్సిందేనని, గర్భవతులకు స్కానింగ్ చేయకుండా వెనక్కి పంపితే ప్రభుత్వానికి అప్రతిష్ట వస్తుందని అన్నారు. టోకెన్‌తో పాటు వారికి స్కానింగ్ ఏ సమయంలో చేస్తారో కూడా వివరంగా రాసి ఇస్తే, కొద్దిసేపు ఆగి వస్తారని సూచించారు. దీంతో అందరికీ స్కానింగ్ చేయడానికి వైద్యులు అంగీకరించారు.

అహోబిలేశుడికి అభిషేకం



ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తున్న అహోబిలం మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్



ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, భక్తులు

- సర్వాయిపల్లెలో రెండో రోజు పార్వేట ఉత్సవాలు

ఉయ్యాలవాడ: పెళ్లి పిలుపునకు పల్లకీలో వచ్చిన అహోబిలేశుడికి సర్వాయిపల్లె భక్తులు కర్పూర నీరాజనాలు పట్టారు. రెండవ రోజు బుధవారం కోనేటి వద్ద గ్రామ ఆనవాయితీ ప్రకారం ప్రహ్లాద వరద స్వామి, జ్వాలా నరసింహ స్వాములకు ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలు ఆధ్వర్యంలో ఉదయం కోనేటి పుణ్య స్నానాలు చేయించారు. అహోబిలం మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామివార్లకు క్షీర, పంచామృతాభిషేకం చేశారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, గ్రామ వైఎస్ఆర్‌సీపీ నాయకులు సరాబు దస్తగిరి, గిరిధర్, సర్పంచ్ ఉమా, గ్రామ పెద్దలు పూజల్లో పాల్గొన్నారు. పార్వేటలో భాగంగా అహోబిలేశుడు సంక్రాంతి పర్వదినాన అహోబిలం కొండ దిగి బాచాపురంలో మొదటి పూజ అందుకున్నారు. 25 రోజుల తరువాత ప్రహ్లాద వరదస్వామికి, జ్వాలా నరసింహ స్వామికి ఏకాంత అభిషేకాలు చేపడుతారు. ఏటా ఈ కార్యక్రమాన్ని సర్వాయిపల్లెలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కొనసాగే పార్వేట ఉయ్యాలవాడ మండలంలో సర్వాయిపల్లెకే పరిమితం కావడంతో చుట్టు పక్కల పల్లె ప్రజలు తరలిరావడంతో గ్రామం కిటకిటలాడింది. ఎస్ఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

GOVERNMENT OF ANDHRA PRADESH HEALTH, MEDICAL AND FAMILY WELFARE DEPARMENT OFFICE OF THE DISTRICT MEDICAL AND HEALTH OFFICER, KURNOOL

[Notification No. 05/UPHC/NUHM/KNL/2022, DT. 08.02.2023 &
[Notification No. 18/UPHC/KNL/2021, DT. 08.02.2023

RECRUITMENT OF MEDICAL OFFICERS (MBBS), STAFF NURSES ON CONTRACT BASIS AND LAST GRADE SERVICE (LGS) POSTS ON OUTSOURCING BASIS THROUGH APCOS TO WORK AT UPHCs OF KURNOOL DISTRICT AND NANDYAL DISTRICT.

THROUGH WALK-IN-INTERVIEW.

Applications are invited from the eligible and interested candidates for filling up of the following posts through WALK-IN-INTERVIEW to work in the UPHCs of Kurnool and Nandyal District as per Rc. 111/SPMU-NUHM/2020, dt. 18.11.2022 and Dt: 07.12.2022 of the Director, H & FW, A.P. Vijayawada.

S. No.	Name of the Post	No. of Vacancies	Contract/ Outsourcing
1	MEDICAL OFFICER (MBBS)	06	Contract
2	STAFF NURSE	28	Contract
3	LAST GRADE SERVICES (LGS)	02	Outsourcing through APCOs

Application Form, Roster Points and Eligibility details and other documents / details are available in the Kurnool District website - https://kurnool.ap.gov.in and Nandyal District Website https://nandyal.ap.gov.in.

Eligible candidates are directed to download the Application Form from the above said website and should attend for the **WALK-IN-INTERVIEW** with the filled in prescribed Application Form, along with their original Certificates/ documents, in the O/o District Medical and Health Officer, Kurnool on **13.02.2023 (ONE DAY ONLY)** between 10.30 AM to 5.00 PM.

Sd/- Dr. B.Ramagiddaiah, Dist. Medical & Health Officer, KURNOOL.	Sd/- Sri P.Koteswara Rao, IAS Collector and District Magistrate, KURNOOL.

అగ్నిప్రమాదంలో గేదెలు సజీవ దహనం


- నాలుగు గేదెల పరిస్థితి విషమం



మృతిచెందిన గేదెలు

శిరివెళ్ల: కాదరబాదరలో జరిగిన అగ్నిప్రమాదంలో తొమ్మిది గేదెలు సజీవ దహనమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు బత్తూరి మోహన్ ప్రసాద్ పాడి ఆధారంగా జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి పశువుల పాకలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో పాక లో 16 పశువులు ఉండగా మంటల్లో చిక్కుకుని 9 గేదెలు మృత్యువాత పడగా, నాలుగు తీవ్రంగా గా యపడ్డాయి. మూడు దూడలు తప్పించుకున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని బాధిత రైతును పరామర్శించారు. ప్రమాదాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నివేదిక వెంటనే ఇవ్వాలని పశు సంవర్థక శాఖ డాక్టర్ దస్తగిరిని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బీ. అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ వసీం, ఉప సర్పంచు ఇంతియాజ్ ఉన్నారు.

గుండెపోటుతో వైఎస్సార్ క్రాంతి పథం సీసీ మృతి



మిద్దె మద్దిలేటి (ఫైల్)

అవుకు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్ట్‌లో కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మిద్దె మద్దిలేటి (43) గుండెపోటుతో మృతి చెందారు. స్థానికులు, వైకేపీ సిబ్బంది తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బేతంచర్లకు చెందిన మిద్దె మద్దిలేటి ఆరేళ్ల క్రితం పాణ్యం మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. కొద్ది కాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే కర్నూలు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం ఉదయం మృతి చెందాడు. సీసీ మృతికి అవుకు మండల డీఆర్‌డీఏ వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం విజయగోపాల్, సిబ్బంది సంతాపం తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



వెంకటేష్ (ఫైల్)

ఆలూరు: దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామంలో పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ముచ్చు వెంకటేష్ తనకున్న 1.80 ఎకరాల పొలంలో బోరు తవ్వించుకున్నారు. గత ఏడాది పొలంలో విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా షాక్‌కు గురికావడంతో అతని రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. అప్పటి నుంచి మంచానికి పరిమితమయ్యాడు. దీంతో విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం పొలం పనుల నుంచి ఇంటికి వచ్చిన భార్య లక్ష్మీదేవి, కుమారులు వెంకటేష్ మృతదేహంపై పడి బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

కొలిమిగుండ్ల: బెలుం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై బుధవారం ఆటో బోల్తాపడి ముగ్గురు గాయపడ్డారు. అనంతపురానికి చెందిన ఆటోలో డ్రైవర్ సురేష్ బనగానపల్లెకు వెళ్తున్నాడు. బెలుం బస్టాప్‌లో చంద్రశేఖర్‌రావు, విజయమ్మ అందులో ఎక్కారు. అక్కదేవతల గుడి వద్దకు వెళ్లగానే కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది. డ్రైవర్‌తో పాటు బెలుంకు చెందిన ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రేపు పెన్షన్ అదాలత్

కర్నూలు(రాజ్‌విహార్): పెన్షనర్ల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వి. ప్రేమలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 తేదీన ఉదయం 11 గంటల నుంచి వెబెక్స్ యాప్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యాప్‌లో మీటర్ నంబర్ 2643 893 1250, పాస్‌వర్డ్ 1234 ద్వారా లాగిన్ అయి తమ సమస్యలు చెప్పుకోవచ్చని పేర్కొన్నారు.

బాలలతో పనిచేయిస్తే చర్యలు

కర్నూలు(రాజ్‌విహార్): బాలలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని కార్మిక శాఖ సహాయ కమిషనర్ సి. సాంబశివ హెచ్చరించారు. బుధవారం కార్మిక శాఖ అధికారులు కర్నూలు నగరంలోని రాజ్‌విహార్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, గాంధీ నగర్, పార్క్ రోడ్, నంద్యాల చెక్‌పోస్టు, పాత బస్టాండ్, అర్బన్ బ్యాంక్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిర్ణీత వయస్సు కంటే తక్కువ ఉన్న ఇద్దరు చిన్నారులతో పనులు చేయిస్తున్న విషయాన్ని గుర్తించి చైల్డ్ లైన్–1098 సిబ్బంది ద్వారా రిహాబిటేషన్‌కు వివరాలు పంపించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ సహాయ కమిషనర్ మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు చిన్నారులతో పని చేయిస్తే యజమానులతో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఎల్ఓలు ఆర్. కేశన్న, హేమాద్రి, రాంప్రసాద్, చైల్డ్ లైన్ సిబ్బంది రాముడు, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
శ్రీయుత సంయుక్త కలెక్టర్ వారి కార్యాలయము : కర్నూలు

ఆర్.సి.నెం. CSI/352/2016 తేది: 07-02-2023.

బహిరంగ వేలము ప్రకటన

శ్రీయుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కమీషనరు వారి ఉత్తర్వుల మేరకు కర్నూలు జిల్లాలోని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మండల స్థాయి గోదాములలో నిల్వ ఉన్న సుమారు 2076.897 మెట్రిక్ టన్నుల సీజ్ చేయబడిన బియ్యముకు సంబంధించిన బహిరంగ వేలము వేయుటకు నిర్దేశించిన ప్రకారము ఈ క్రింద తెలుపబడిన మండల స్థాయి గోదాముల నందు గల బియ్యము వివరముల ప్రకారము బహిరంగ వేలము జరిపించుటకుగాను ఆసక్తి గల వారు ఈ క్రింద చూపబడిన తేది మరియు సమయమునకు కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ గారి కార్యాలయము, కలెక్టర్ కాంప్లెక్స్ నందు హాజరు కావలసినదిగా తెలుపడమైనది.

S.No.	గోదాము చిరునామా	Seized Rice in MTs.			
		Rice in Jute Bags	Rice in PP Bags	Rice in Damaged Condition	Total Seized Rice
1	Adoni	313.346	6.240	0	319.586
2	Alur	92.158	0	1.805	93.963
3	Gudur	61.835	17.433	0	79.268
4	Kurnool	542.616	248.441	2.073	793.130
5	Pathikonda	150.566	41.360	0	191.926
6	Veldurthy	56.718	0	0	56.718
7	Yemmiganur	507.361	19.265	15.680	542.306
	Total	**1724.600**	**332.739**	**19.558**	**2076.897**

వేలము జరుగు ప్రదేశం: జిల్లా సంయుక్త కలెక్టర్ వారి కార్యాలయము, కలెక్టరేట్ కాంప్లెక్స్, కర్నూలు.
తేది: 17-02-2023, సమయం ఉదయం 11.00 గంటలకు

నిబంధనలు:

1. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా ధరావత్తు రూ. 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు) మాత్రమే డి.డి.రూపంలో జిల్లా సంయుక్త కలెక్టరు, కర్నూలు వారి పేరున చెల్లించి, సదరు డి.డి.ని. కర్నూలు జిల్లా పౌరసరఫరాల అధికారికి అందచేసి తేది 16-2-2023 మధ్యాహ్నం 12.00 గంటల లోపు దరఖాస్తు పొందవలెను. పూర్తి వివరములతో కూడిన దరఖాస్తును జిల్లా పౌరసరఫరాల అధికారికి అదే రోజున సాయంత్రం 4.00 గంటల లోపున అందచేసిన వారిని మాత్రమే వేలములో పాల్గొనుటకు అనుమతించబడును.
2. వేలందారు GST డిపార్ట్మెంట్ వారిచే మంజూరు చేయబడిన చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్న వ్యాపారస్తులు / రైస్ మిల్లర్ అయి ఉండవలెను.
3. వేలము ముగిసిన అనంతరము, అర్హత పొందని వారికి, వేలం కోసం చెల్లించిన ధరావత్తుకు సంబంధించిన రసీదు తీసుకుని, డి.డి. తిరిగి ఇవ్వబడును.
4. బహిరంగ వేలములో అత్యంత ఎక్కువ ధర పాడి అర్హత పొందిన వారికి, సరుకును స్వాధీన పరచుట అనేది జిల్లా సంయుక్త కలెక్టర్, కర్నూలు వారి ఉత్తర్వులకు లోబడి ఉండును.
5. వేలము వేయు సరుకును కార్యాలయ పనిదినములలో వేలము జరుపుటకు రెండు రోజుల ముందు వరకు దానిని నిల్వ వుంచిన ప్రదేశము అనగా, పైన పట్టికలో కనపరచిన మండల స్థాయి గోదాముల నందు కర్నూలు జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ గారి ముందస్తు అనుమతితో మాత్రమే పరిశీలించుకొనవచ్చును.
6. బహిరంగ వేలంలో అత్యంత ఎక్కువ ధర పాడిన వారు, సరుకుకు సంబంధించిన రవాణా మరియు హమాలి ఖర్చులను స్వయంగా భరించి, మండల స్థాయి గోదాముల నుండి బియ్యం పొందవలెను.
7. వేలం దారు జిల్లాలోని అన్ని మండల స్థాయి గోదాములలోని మొత్తం బియ్యం పరిమాణము గానీ, ఒక మండల స్థాయి గోదాములోని పూర్తి బియ్యం పరిమాణము గానీ, ఒకటికన్న ఎక్కువ మండలస్థాయి గోదాములలోని పూర్తి బియ్యం పరిమాణము గానీ, వేలం ద్వారా పొందవచ్చును. కానీ ఎట్టి పరిస్థితులలోను ఒక మండల స్థాయి గోదాములోని బియ్యం పరిమాణము పాక్షికముగా వేలం పాడుటకు అనుమతించబడదు.
8. వేలము జరుగు కార్యాలయ ఆవరణంలో సంబంధిత వేలందారుని మాత్రమే అనుమతించబడును.
9. ఎంపిక కాబడిన (Successful bidder) వేలందారుడు సరుకు మొత్తం విలువకు సమానమైన సైకం, కర్నూలు సంయుక్త కలెక్టరు గారిచే ఆమోదించబడినట్లు తెలిపిన 5 రోజులలోపు వేలము పాడిన సొమ్ము మొత్తం ప్రభుత్వంనకు చెల్లించి సరుకు పొందవలెను. ఇందుకు తప్పిన యెడల వేలం ధరావత్తు రూ. 2,50,000/- ప్రభుత్వము తమ ఖాతాలోనికి స్వాధీనపరచుకొని సదరు వేలం దారు భవిష్యత్తులో ఏ విధమైన ప్రభుత్వ బహిరంగ వేలములలో పాల్గొనకుండా శాశ్వతముగా నిషేధించబడుదురు.
10. ఎంపిక కాబడిన వేలందారు గోదాము నుండి సరుకు పొందిన 10 రోజులలోపునే సదరు సరుకు వాడుకోవలసినదిగా / అమ్ముకోవలసినదిగా తెలపడమైనది. 10 రోజుల పిమ్మట, ప్రభుత్వ శాఖల వారు సదరు సరుకు నిషేధిత కార్యక్రమములకు వినియోగింపబడుటకు అవకాశము ఉన్నదని భావించి, సరుకును నిత్యావసర సరుకుల చట్టము 1955 నందు సెక్షన్ 6(ఎ) మేరకు స్వాధీనపరచుకోవడానికి అధికారము కలిగి ఉందురు.
11. ఎంపిక కాబడిన వేలందారు గోదాములలోని సరుకు ఎచ్చట ఏ విధముగా నున్నదో (As is where is basis) అచట ఆ విధముగానే పొందవలెను.
12. ఈ బహిరంగ వేలం నిర్ధారణ, కర్నూలు సంయుక్త కలెక్టర్ వారి తుది నిర్ణయానికి లోబడి ఉండును.

సం/- యస్. రాంసుందర్ రెడ్డి, కలెక్టర్ (పౌర సరఫరాలు), కర్నూలు

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ రెగ్యులర్/డిస్టెన్స్/ఆన్‌లైన్/ 6MONTHS ONLY: 10TH, 12TH, VETERNARY, POULTRY, DAIRY, BA, BCOM, BSC, MA, MCOM, MSC, BSW, BLIC, BBA, BCA, LLB, MLT,DMLT, ANASTHESIA, OT, MPHW, DIPLOMA, B.TECH, M.TECH, PHARMACY,BPT, MBA, MCA, AGBSC, PHD, KNL CELL: 70133 09825, 86861 72989 [L-794310]

పోలీస్/MTS/ ఉద్యోగాలు

■ ఆర్మీ (అగ్నివీర్) సెలక్షన్ కలవు. అ:10th పాస్, వ: 18-21(మొదట వ్రాత పరీక్ష ఉంటుంది. పోలీస్ + PET, మెయిన్స్‌కు గ్యారెంటీ శిక్షణ. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల, సెల్ 87909 44869. (Since :1999) [L-794307]

ఉచిత శిక్షణ ఉపాధి

■ గ్రామీణ నిరుద్యోగ యువతకు మూడు నెలల కాల వ్యవధిలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు. Nihar skill Education, Kadapa. 7013665112, 9059160549. [C-781373]

REAL ESTATE

■ కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజ్ నుండి చిన్నటేకూరుకు రోడ్‌లో ఆలాశ్ డిగ్రీ కాలేజ్ దగ్గర తూర్పు ముఖముగల 6 సెంట్ల ప్లాటు అమ్మబడును. ఒక సెంటు రేటు: 10 లక్షలు. ఫోన్: 8179021318, 8179021368 [H-792922]

■ బళ్లారి చౌరస్తా నుండి 1కి.మీ. సర్వేపురము దగ్గరలో మెయిన్ రోడ్ నుండి 500 మీటర్ల దూరములో పడమర ముఖము గల 80x45పైజు 3 సెంట్ల ప్లాటు అమ్మబడును. ఒక సెంటు రేటు: 4 లక్షలు. ఫోన్: 8179021318, 8179021368 [H-792923]

■ బళ్లారి చౌరస్తా నుండి 1కి.మీ. సర్వేపురము దగ్గరలో మెయిన్ రోడ్ నుండి 500 మీటర్ల దూరములో మూడు వైపుల రోడ్ (తూర్పు, పడమర, దక్షిణం)గల 80x80పైజు 12 సెంట్ల ప్లాటు అమ్మబడును. ఒక సెంటు రేటు: 4 లక్షలు. ఫోన్: 8179021318, 8179021368 [H-792925]

■ బళ్లారి చౌరస్తా నుండి 1కి.మీ. సర్వేపురము వద్ద మెయిన్ రోడ్‌కి ఆనుకోని తూర్పు, దక్షిణ ముఖము గల 8.5 సెంట్ల ప్లాటు అమ్మబడును. ఒక సెంటు రేటు: 10 లక్షలు. ఫోన్: 8179021318, 8179021368 [H-792924]

PLOT FOR SALE

■ ఓర్వకల్లు–కమాల సోలార్ పార్కు ప్రక్కన 30x40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్ష మాత్రమే. సంప్ర: నిధిశ డెవలపర్స్ 96118 10669 [L-793196]

■ భాగ్యం న్యూ HMDA వెంచర్ @ కొత్తూరు, బెంగుళూరు హైవే 1KM అన్ని డెv. క్లబ్ హౌస్, స్విమింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్: 9951329192. [HA-729]

■ హైదరాబాద్, ఇబ్రహీంపట్నం–జనహర్ష డ్రీమ్ సిటీ– 1 & 2లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793509]

HOUSE FOR SALE

■ కర్నూలు–నందికొట్కూరు రోడ్‌లో పుల్లయ్య కాలేజ్ ప్రక్కన 40 & 60 రోడ్స్, అన్ని డెవలప్‌మెంట్స్‌తో 90 క్లాసికల్ హోమ్స్ అమ్మకమునకు కలవు. 93909 84769 [L-494]

TO - LET

■ కర్నూలు గాయత్రి ఎస్టేట్స్‌లో అర్చ హాస్పిటల్ దగ్గర, జీ+2 కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. హాస్పిటల్స్‌కు, డయాగ్నోస్టిక్ సెంటర్స్‌కు అనుకూలం. సంప్ర: 76249 21999 [L-793048]

SERVICES

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ అప్పు, టేకోవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్ర: 94630 26237 [T-P1750]

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / పేమెంట్ (ఆర్టిజిఎస్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్: 73821 14647 [V-6064]

WANTED

■ నంద్యాల ఎయిర్‌టెల్ Extream ఫైబర్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 20 వేల నుండి 25 వేల వరకు. సంప్ర: పరమేష్ - 97040 40155, బాలాజీ-99080 11382 [L-794313]

■ బనగానపల్లె పెద్దాపూరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో పనిచేయుటకు రెసిడెన్షియల్ టీచర్స్, హాస్టల్ వార్డెన్లు (లేడీస్&జెంట్స్) సెక్యూరిటీ, ఆయాలు, స్కావెంజర్స్, P.E.T లు కావలెను. 94402 32715, 85501 31444 [L-794408]

■ **Hyse Software Solutions** కర్నూలు నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ కావలెను. 85006 19888, 85006 09888, 90632 22980, 90632 22981 [L-794314]

■ **ESCORTS** కంపెనీ వారు **POWER** ట్రాక్టర్ షోరూమ్ కర్నూలులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సెల్: 91772 81579, 70954 65243, 99510 36261 [L-794402]

■ కర్నూలులోని ప్రముఖ షాపింగ్ మాల్ నందు వర్క్ చేయుటకు క్యాషియర్స్, సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్, హెల్పర్స్, టైలర్స్ (MF) స్టూడెంట్స్‌కు పార్ట్ టైమ్ అవకాశం. ఆకర్షణీయమైన సాలరీ+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 81858 37786 [L-495]

■ ప్రముఖ హాస్పిటల్స్, వివిధ సంస్థలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, పార్కింగ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ మరియు గర్ల్స్, ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు (GNM,ANM,BSC), పర్సనల్ అసిస్టెంట్ (F), రిసెప్షనిస్ట్ (F), టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్లుగా యువతి యువకులు కావలెను. సంప్ర : Enovizen Pvt Ltd Cell : 96668 48880, 80088 69176 [L-497]

■ నంద్యాల టౌన్, వెలుగోడు పైపులైన్, ఆఫీస్, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 9 నుండి 10 వేలు. 96524 47856, 95817 78921 [L-794406]

■ **Wanted Sales Consultant & Evaluators for KUN United Motors. Auto Nagar, Kurnool. Adoni & Nandyal Also. Contact : 91601 14474, 98855 17666** [L-794308]

■ స్టార్ హోటల్స్ Hyd.లో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు టీచర్, ఇంటి/వంటపని స్త్రీ/పు, టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/- to 25,000/-. రూం + భో. ఫ్రీ. ఫోన్ : 86391 32775, 86398 28228 [V-775099]

■ స్పాట్ జాయినింగ్, కర్నూల్ నందు ప్రముఖ ప్రభుత్వ సంస్థలలో ఔట్ సోర్సింగ్ ద్వారా అటెండర్స్, రికార్డ్స్, డిజిటల్ అసిస్టెంట్స్, టీచర్స్ జాబ్స్ కలవు. అ: 18 to 35, జీ: 10K to 22K సెల్: 8297922999 [T-1962]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ జాయినింగ్ కాల్ చేయండి 9059508986 [G-779889]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296 [V-6062]

■ VL మాన్యుఫాక్చరర్స్ నందు ఆటో డ్రైవర్స్ మార్కెటింగ్ Executives డీలర్స్ అర్జెంటుగా కావలెను. శాలరీ 12000 నుండి 19000 వరకు ✆ 6302892553, 9490888880 [G-6222]

■ ఆకాశ ఎయిర్‌లైన్స్‌లో వర్క్ చేయుటకు ఎయిర్ క్యాబిన్ సూపర్‌వైజర్స్, టీం లీడర్స్, సూపర్‌వైజర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. Qly: 10th-డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, జీతం: 23,000/- To 29,000/- రూం + ఫుడ్ ఫ్రీ. వ: 18-35 సం॥ ✆ 8885039153. [B-767871]

■ VIP's ఇండ్లలో పేషెంట్లను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr. Q:5th- డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd, 7993683999 [HA-965]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725